


# రచ్చబండ స్థాయి

కప గంతుల మల్లికార్జునరావు

యశోధర పుట్టీ పుట్టగానే ఎమ్. బి. బి. ఎస్. చదివించి డాక్టరును చేయాలని నిశ్చయించాడు ఆమె తండ్రి కేశవరెడ్డి. ఆ వార్త చూచాయగా ఆ గ్రామంలోని పెద్దలకు తెలిసి పరిహాసాలు మొదలుపెట్టారు.

'బొడ్డూడని కుంక! అసలు అక్షరాలన్నా అబ్బుతాయో, లేదో తెలియదు. అప్పుడే వీడి కెంత ఆశ? ఎన్ని ఆలోచనలు?'

'ఒరేయ్, కేశవాయ్! నాకు తెలీ కడుగుతా—మన వూళ్ళో కాగడాలు పెట్టి వెతికినా డిగ్రీలు చదివిన ఆడముండ కనిపించదే? నీ కమాంతం ఇంత కోరిక ఎలా పుట్టిందిరా?'

ఆ కోరిక కేశవరెడ్డికి ఆ వేళ పుట్టింది కాదు. కేశవరెడ్డి మంచి యౌవనంలో ఉండగా సమాహార ఫలితంగా కొన్ని ఆలోచనలు, ఆదర్శాలు ఏర్పాడ్డాయి. కొంత కాలం గ్రామంలో వామపక్షం ఒకదాన్ని స్థాపించి నడిపాడుకూడా.

వస్తుతః అతను భూమి ఖామందు. అయినా, అతను భూస్వామ్య విధానానికి వ్యతిరేకి. తీవ్ర భావోద్వేగంతో ఉపన్యాసా లిచ్చేవాడు.

'ఒరేయ్, అబ్బిగా! ఎందుకురా ఈ పట్టే పట్టి అరుపులు? ముందు నీ భూమిని వూళ్ళో పేదలకు పంచరాదూ?'

'నా భూమి పంచినంత మాత్రాన సమస్య తీరదు, బాబాయ్. వ్యవస్థ మారాలి. అందుకే నా పోరాటం!

వ్యక్తి వ్యవస్థ హితువు పోరాడిన ఆగ్రామంలో అతను ఎవరి అభ్యుదయం కోసం పాటు పడతా నంటున్నాడో, కనీసం ఆ వ్యవసాయ కూలీలకూడా అతనికి మద్దతు నివ్వలేదు. దానితో అతని పోరాటపు వూపు తగ్గింది.

ఈలోగా పెళ్ళి, తండ్రి పోవటం, వ్యవసాయం బాధ్యతలు పూర్తిగా నెత్తిని పడటంతో ఆదర్శాలు రచ్చబండ కబుర్ల స్థాయికి దిగాయి.

అలా కబుర్లు చెప్పుకుంటున్న సమయంలోనే ఒక రోజు వూరికి ఒక డాక్టరు ఉండటం అవసరం అనిపించింది.

'చదువుకున్న వాళ్ళంతా పట్నాలు కెళుతున్నారు! గ్రామాలు దేశానికి వెన్నెముకలని నాయకులు ఉపన్యాసా లివ్వటమే కాని, ఒక్క నాయకుడూ తన కొడుకును







జీవితానికి మరింత కుతూహలాన్ని చేకూర్చి పెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఐదు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యోహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనందమయమౌతుంది.

ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో

ఒకాసా

పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.

ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి!

OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396, Bombay-400 001.

వైద్యం చదివించి గ్రామానికి పంపించాడు. ఎప్పుడూ అమెరికా వైపే చూపు' అన్నాడు ఏదో మాటల సందర్భంలో కేశవరెడ్డి సహజసిద్ధమైన ఉద్రేకంతో.

'పోనీ, రేపు నీ కొడుకును వైద్యం చదివించి మన వూళ్ళో సేవ చేయమన రాదూ చూద్దాం?'

ఎవరో సరదాగా పరిహాసంగా అన్న మాటను కేశవరెడ్డి చాలా సీరియస్‌గా తీసుకున్నాడు. ఆదర్శాలు చెప్పటం తప్ప ఆచరించే శక్తి లేదనా వీళ్ళ అభిప్రాయం?

కొడుకు కాక కూతురు పుట్టింది. అయినా, తన నిర్ణయాన్ని మార్చుకోలేదు కేశవరెడ్డి. కాగా ఆ కోరిక పెరిగింది. పట్టుదలగా మారింది.

'ఆదర్శానికి స్త్రీ, పురుష భేద మేమిటి?'

* * *

యశోధర హైస్కూలు చదువులో చేరే నాటికే కేశవరెడ్డి వూరికి రెండు మైళ్ళ దూరంలోని ఒక వూళ్ళో హైస్కూలు పెట్టారు. అయినా, కేశవరెడ్డి తన కూతుర్ని ఆ స్కూల్లో చేర్పటానికి ఇష్టపడ లేదు.

'వైద్యం చదవ వలసిన పిల్ల. ఆ పిల్ల చదువంటే మాటలా? ఆ పల్లెటూరి స్కూల్లో సరిగ్గా చదువులు చెబుతారా? పైగా కొత్త స్కూలాయె!'

అప్పటికే భార్యకూడా చెప్పి చూసింది.

'చిన్న పిల్ల. ఆ పట్నాలలో ఒంటరిగా ఉండ లేదండీ. నలుగురితో కలిసిపోయి వస్తుంది. పక్క వూరి స్కూల్లోనే చేర్పకూడదూ?'

నిజానికి కేశవరెడ్డి కూతుర్ని పట్నంలో చేర్చాలను కోవటానికి అదీ ఒక కారణమే. బీదా బిక్కీతో సహా ఆ వూళ్ళో చాలామంది తమ పిల్లల్ని పక్క వూరి బళ్ళో చేర్పించారు. ఆ 'మంద' తో చదివితే తన కూతురు వాళ్ళలో కలిసి పోతుందని అతని భయం.

'పిచ్చిదానా! టౌన్లలో గొప్ప గొప్ప స్కూళ్ళు ఉన్నాయే. మన కన్నా పిల్లల్ని బాగా చూసుకుని చదువులు చెప్పే స్కూళ్ళున్నాయి. డాక్టరంటే మాట లనుకున్నావా? ఇప్పటినుంచి మంచి మార్కులు రావాలి. నీకు తెలియదులే. వూరుకో.'

టౌనులో బాగాడబ్బు వసూలు చేసే బోర్డింగ్ స్కూల్లో ఉండి చదివినా యశోధర కేశవరెడ్డి ఆశించినన్ని మార్కులు సంపాదించలేకపోయింది. అయితే, బస్తీ అలవాట్లు, పద్ధతులు బాగా వట్టు బడ్డాయి. లోకం పోకడలను బాగా ఆకళింపు చేసు కొంది. శక్తి సామర్థ్యాలను మించిన కోరికల్ని పెంచుకుంది.

'అమ్మాయ్! ఇలాగయితే డాక్టర్ కోర్సులో సీటు రాదేమో!' అన్న తండ్రికి యశోధరే ధైర్యం చెప్పింది.

'ఎస్. ఎస్. ఎల్. సి. మార్కుల దేముంది, నాన్నా? కాలేజీలో సంపాదిస్తాగా?'

తీరా కాలేజీ కోర్సులోనూ డాక్టరు కోర్సుకు సీటు దొరికేటన్ని మార్కులు సంపాదించలేక పోయింది.

'ఏమిటమ్మా ఇలా చేశావ్?' అంటూ చిన్నబో యాడు కేశవరెడ్డి.

'ఎందుకొచ్చిన చదువులండీ! తరవాత మగ పిల్లలున్నారుగా? వాళ్ళని చదివించవచ్చు. ఇప్పటికే దాని చదువుకు బోలెడంత ఖర్చయింది. ఎందు కొచ్చిన దండగ? హాయిగా పెళ్ళి చేస్తే కాపురం చేసుకుంటుంది' అంది తల్లి కలగజేసుకుని.

కేశవరెడ్డికూడా ఆలోచించ సాగాడు. అప్పటికే ఆ పిల్ల పైన బోలెడంత డబ్బు ఖర్చయింది. తరవాత పిల్లలు వరసగా ముగ్గు రున్నారు. పైగా పొగాకు పండీ పండకా, పండినా తగిన రేటు పడకా కుటుంబ స్థితి కొంత కుంటు పడేలాగుంది.

తండ్రి ఆలోచన ఒక గట్టుకు చేరుకోక ముందే యశోధర తల్లి పైకి ఒంటి కాలు మీద లేచింది.

'చదువూ సంధ్యా లేని పల్లెటూరి దానివి. నీ కేం తెలియదులే, అమ్మా? నువ్వూరుకో. నాన్న నేను పుట్టినప్పుడే డాక్టరుని చేయాలను కున్నాడు. నాకూ డాక్టరు కావాలని ఉంది.'

'కానీ, సీటు రావటానికి మార్కు లేవమ్మా నీకు?'

అప్పటి కింకా ఎమ్. బి. బి. ఎస్. ఎంట్రెన్స్ పద్ధతి రాలేదు. డొనేషన్లు కట్టితే కొన్ని కాలేజీల్లో సీట్లు దొరికేవి.

'వేర్ దేర్ ఈజ్ ఎ విల్ దేరీజ్ ఎ వే, డాడీ. ఎమ్. బి. బి. ఎస్. చదివే వాళ్ళంతా ఫస్టు మార్కులు వచ్చే చదువుతున్నారా?' అంటూ తండ్రికి కిటుకు చెప్పింది. కేశవరెడ్డి డొనేషన్ అనేసరికి బెదిరి పోయాడు.

'ఏమిటే, డాడీ? మీ చిన్న నాటి ఆదర్శం కోసం ఆ మాత్రం డబ్బు ఖర్చు పెట్టలేరా? డాక్టరయ్యాక అంతకంత సంపాదించుకో వచ్చు కదా అంటే.'

ఆదర్శం, ఆశ!

'నువ్వు మన వూళ్ళోనే ప్రాక్టీసు పెట్టాలమ్మా. డబ్బున్న వాళ్ళ దగ్గర ముక్కు పిండి గుంజాలి. బీదవాళ్ళకు ఉచితంగా వైద్యం చేయాలి. తెలిసిందా?'

'ఆ సంగతులన్నీ అప్పుడు చూసుకోవచ్చు, డాడీ. మీ మాట నేను కాదంటానా?'

* * *

ఎమ్. బి. బి. ఎస్. ఫైనల్ ఇయర్‌లోకి వచ్చింది యశోధర.

సీటుకు కట్టిన డొనేషన్‌కు ఇబ్బడి ముబ్బడి ఖర్చయింది కేశవరెడ్డికి. కూతురు చదువు కోసం కొంత పొలం అమ్మక తప్పలేదు. అయినా, ఆదర్శానికి దగ్గరవుతున్నానన్న తృప్తి, వూళ్ళోవాళ్ళ పొగడ్తలతో అతని మీద ఆక్సిజన్‌లా పనిచేస్తున్నాయి.

'మన కేశవరెడ్డి పట్టుదలంటే పట్టుదలే. కూతుర్ని డాక్టర్ని చేస్తున్నాడు కదా?'

'అసలు ఒక ఆదర్శానికి కట్టుబడ్డ వాళ్ళంతా అంతేనండీ. కేశవరెడ్డి చిన్నప్పటినుంచి గొప్ప గొప్ప ఆలోచన లున్నవాడు.

'అప్పుడు కూతుర్ని డాక్టర్ని చేస్తానంటే ఏమిటో అనుకున్నాం కానీ... అబ్బో! నిజానికి వూరికి పేరు తెచ్చాడు కేశవరెడ్డి.'

గర్వం, ఆనందం, తృప్తి!

'ఏమనుకున్నావ్, కేశవరెడ్డి! కూతురి చేత వూళ్ళోనే ప్రాక్టీసు పెట్టిస్తానన్నావు—గుర్తుంచుకో.'

అప్పటికీ, ఇప్పటికీ దేశం ఎంత ముందుకు పోయినా ఆ వూరికి డాక్టరు వచ్చుకు పెద్ద లేదు.

ఆ వూరే ఏమిటి? ఆ చుట్టు పక్కల చాలా వూళ్ళు వాళ్ళు బస్తీకి పోవలసిందే!

'అమ్మాయ్! కోర్సు అయిపో వస్తున్నదిగా? ప్రాక్టీసు పెట్టడానికి ఏమేం కావాలో చెప్పు? ఇప్పటినుంచి ఏర్పాట్లు చేస్తూంటాను.'

యశోధర తండ్రి వైపు విచిత్రంగా చూచింది. ఆమె ఎప్పుడో కాని ఆ పల్లెటూరికి రాదు. వచ్చినా చాలా రిజర్వుడుగా ఎవరితో మాట్లాడకుండా, ఇంగ్లీషు పుస్తకాలు ఎదురుపెట్టుకుంటూ రెండు రోజులు కాలక్షేపం చేసి వెళ్ళి పోతుంది.

'అప్పుడే ఏం తొందర, డాడీ? ఇంకా డిగ్రీ చేతికి రాలేదుగా?'

'ఇవాళ కాకపోతే రేపు రాదూ? వూళ్ళో వాళ్ళు చుట్టుపక్కల వూళ్ళ వాళ్ళు నువ్వు ఎప్పుడెప్పుడు డాక్టరువై వస్తావా అని ఎదురు చూస్తున్నారు. బాగా ప్రచారం జరిగిపోయిందనుకో. పట్నంలో కన్నా ఇక్కడ నీకు ప్రాక్టీసు ఎక్కువగా ఉంటుంది.'

'సరేలే, డాడీ. అప్పుడు చూసుకుందాంగా?'

ఇంకో ఆరు నెలల్లో కోర్సు పూర్తి అవుతుందనగా యశోధర చెప్పి పెట్టకుండా అకస్మాత్తుగా వూళ్ళోకి వచ్చింది.

'ఏమిటమ్మా? ఇప్పుడు సెలవు లేం లేవుగా?'

ఆ వూరంతా వచ్చిన కారణాన్ని చెప్పకుండా అందర్నీ సస్పెన్స్‌లో పెట్టి, సాయంకాలానికి నెమ్మదిగా 'బాంబు' పేల్చింది.

'నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను, డాడీ.

అంతా ఆశ్చర్యాల నుంచి, ఆదుర్దాల నుంచి తేరుకోక ముందే వివరాలన్నింటినీ చెప్పేసిందామె.

కొన్నాళ్ళ క్రితం ఆమె తన సీనియర్ ఒకతడిని ప్రేమించింది. అతనూ ఈమెను ప్రేమించాడు. పరస్పరం చర్చించుకున్నారు. పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు.

'మరి ఇంత చదువూ, మా డబ్బూ బూడిదలో పోసినట్లేనా?'

'అలా ఎందుకనుకోవాలి? పెళ్ళి చేసుకుంటే డాక్టరు వృత్తి చేయకూడదా?'

కేశవరెడ్డి కొంచెం శాంతించాడు. అయినా, మనసులో ఏదో అసంతృప్తి, నిరాశ!

'ఎర్రగా, బుర్రగా ఉన్నాడని, డాక్టరని ప్రేమించేశావా? కాస్త కులం, వంశం...'

ఆమె తండ్రి మాటల మధ్యలోనే నవ్వింది పెల్లగా!

'ఎన్ని ఆదర్శాలున్నా మీరు అలా అడుగుతారని నాకు తెలుసు. అతనిది మన కులమే. మన ప్రాంతమే. మన కన్నా బాగా డబ్బున్న వాళ్ళు. భూస్వాములు వెళ్ళి వాళ్ళ తల్లిదండ్రులతో మాట్లాడి రండి' అంటూ వాళ్ళ చిరునామా ఇచ్చింది.

చిరునామా చూసి కేశవరెడ్డి సంతోషించాడు. కాబోయే వియ్యంకుడు ఆ ప్రాంతాల్లో చాలా గొప్పవాడు. రాజకీయంగాకూడా పలుకుబడి ఉన్నవాడు. అంతటి వాడితో వియ్యమందటం నిజంగా అదృష్టమే! గొప్ప!

'సరియేలే, అమ్మా. మంచి సంబంధాన్నే చూచుకొన్నావ్. కానీ, పెళ్ళయితే నువ్వు ఈ వూళ్ళో ప్రాక్టీస్ ఎలా పెడతావ్?'

# వైద్య విజ్ఞానం

## పిల్లల ఆరోగ్య పథకం

పిల్లల ఆరోగ్యాన్ని పరిరక్షించాలి. రోగాలు రాకుండా కాపాడాలి. పిల్లలను బడిలో వేసే దాకా ఈ కార్యాన్ని నిర్వర్తించటానికి శిశు ఆరోగ్య సమావేశాలు ఏర్పాటు చేయాలి. తల్లిదండ్రులూ, కుటుంబ వైద్యుడూ, పిల్లల డాక్టరూ ఈ శిశు ఆరోగ్య పరీక్షల్లో పాల్గొనాలి. పాపాయికి ఆరు నెలలు నిండేదాకా నెల నెలా ఈ సమావేశాలు జరగాలి. తరువాత ఏడాదిదాకా రెండు నెలల కొకసారి, రెండేళ్ళదాకా నాలుగు నెలల కొకసారి, తరువాత ఆరేళ్ళదాకా ఆరునెలల కొకసారి ఈ ఆరోగ్య సమావేశాలు జరగాలి. ఉన్నవారైతే తమ శిశువుకోసం ప్రత్యేకంగా ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవచ్చు. లేనివారికి ప్రభుత్వమో, సేవా సంస్థలో సామూహిక శిశు ఆరోగ్య సమావేశాలు నిర్వహించాలి.

పిల్లలను బడిలోవేశాక కొంత బాధ్యత స్కూలుమీదా, టీచర్లమీదా పడుతుంది. చదువు నేర్చుకోటానికి శారీరకంగానూ, మానసికంగానూ తగిన స్థాయి చేరుకున్నారా, లేదా అనే విషయం స్కూలు యాజమాన్యంవారు ముందుగానే పరీక్షించి తెలుసుకోవాలి. అంగవైకల్యాలు కల పిల్లలయితే వారికి తగిన ఆట పాటలు రూపొందించాలి.

స్కూళ్ళ మెడికల్ ఇన్‌స్పెక్షన్‌కోసం ప్రతి విద్యార్థినుంచీ సాలుకు ఒక రూపాయి వసూలు చేయటం పరిపాటి. డాక్టరు ఒకటి రెండు గంటల్లో వెయ్యిమందిని పరీక్ష చేసిపోవటం కూడా పరిపాటే అయిపోయింది. అటువంటి మెడికల్ ఇన్‌స్పెక్షన్‌వల్ల ప్రయోజనం ఏముంటుంది? ప్రతి విద్యార్థి ఆరోగ్య పరిస్థితి, పరిశుభ్రత, కొలతలు—ఎత్తు, చాతీ సైజు, బరువు, దంత పరిశుభ్రత, కంటి చూపు పరీక్ష, వినికిడి పరీక్ష, గోళ్ళు, వెంట్రుకల పరిశుభ్రత మొదలైనవన్నీ క్రమంగా త్వర త్వరగా జరిగిపోవాలి. రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షా, మూత్ర పరీక్షా జరగాలి. దృష్టి మాంద్యం కానీ, మెల్లకన్ను కానీ ఉంటే నేత్ర వైద్యుల దగ్గరికి పంపాలి. ట్యూబర్క్యులిన్ స్కిన్ టెస్ట్ చేయాలి. తలలో పేలు, తామర ఉన్నాయేమో చూడాలి. వీలైతే అందరికీ చిన్న (ఎమ్. ఎమ్. ఆర్.) ఎక్స్‌రేలు తీసి చూడాలి.. వాగ్దోషాలుంటే నిపుణుల దగ్గరికి పంపాలి. స్కూలు వైద్యులు దోషాలు కనుగొన్నప్పుడు కుటుంబ వైద్యులకు నివేదిక పంపాలి.

పాఠశాలా ఆరోగ్య పథకంలో మరొక ముఖ్య భాగం పాఠశాల పరిశుభ్రత. క్లాసు గదులే కాకుండా, పూర్తి ఆవరణంతా పరిశుభ్రంగా ఉండాలి. ఆటస్థలం విశాలంగా ఉండాలి. పాయిఖానాలు శుభ్రంగా ఉండాలి. పిల్లల ఆలనా పాలనా చూసే ఆయాలూ, టీచర్లూ కూడా ఆరోగ్యవంతులుగా ఉండాలి. క్లాసు గదులు విశాలంగా, కావలసినంత గాలి, వెలుతురూ వచ్చేవిగా, పిల్లలతో క్రిక్కిరిసి లేకుండా ఉండాలి.

ఉపాధ్యాయులు పిల్లలకు ఆరోగ్యసూత్రాలు బోధించాలి. ప్రతి విద్యార్థికీ ఒక స్కూల్ హెల్త్ కార్డు ఇచ్చి, అందులో దోషాలు నమోదించి తల్లి దండ్రులకు పంపాలి. పిల్లలు గాయాలు తగిలించుకోకుండా ఉండే మెలకువలు నేర్పాలి. గాయాలు తగిలినప్పుడు వారు ప్రథమ చికిత్స చేసి, డాక్టరు దగ్గరికి పంపాలి. ఉపాధ్యాయులు ప్రథమ చికిత్సలో తరిఫీదు పొంది ఉండాలి.

పిల్లలకు వారాని కొకసారి ఆరోగ్య విధులను గురించి డాక్టర్లో, నర్సులో క్లాసులు తీసుకోవాలి. ఉపాధ్యాయులు చదివి చెప్పేదానికంటే వారు స్వానుభవంతోనుంచీ చెప్పేవి పిల్లలకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటాయి.

పిల్లల ఆరోగ్య పథకం సఫలీకృతం కావాలంటే తల్లి దండ్రులూ, కుటుంబ వైద్యుడూ, ఉపాధ్యాయులూ, పాఠశాల వైద్యుడూ కలిసి కట్టుగా కృషి చేయాలి. *

డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

---

'ప్రాక్టీసు సంగతి ఇప్పటినుంచి ఎందుకు, నాన్నా? ముందు పెళ్ళి కానీయండి. ఆ తరవాత ఆలోచించుకోవచ్చు ఆ సంగతి.'

పిల్ల నిస్తానని పోతే కాబోయే వియ్యంకుడు కంచె ఎక్కి కూర్చున్నాడు. బేరం పెట్టాడు.

వైద్యం చదివిన తన కూతుర్ని కళ్ళ కద్దుకుని కట్నం లేకుండా ఎవరో చేసుకుంటారని ఆశ పడ్డాడు కేశవరెడ్డి. పైగా వాళ్ళిద్దరూ ప్రేమించుకున్నారాయె—ఇంకా కట్నం అంటాడేమిటి?

'లోకం పోకడ తెలియనట్లు ధర్మకాలవు ఆలోచనలు చేస్తే ఎలాగండీ, బావగారూ? ఆడపిల్లలు ఎక్కువ చదివితే ఎక్కువ కట్నాలు ఇచ్చుకోవాలి.

అత్యున్నతమైన
టాంటెక్స్®
ఇంటర్నేషనల్
బ్రీఫ్స్ అండ్ బనియన్స్

హెల్త్, రిబ్, జెట్టీ, ఇంటర్‌లాక్
పంపిణీదారులు :
లాల్వాని బ్రదర్స్
స్టేషన్‌రోడ్ బజార్, హైదరాబాద్-12

దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

డా॥ పి.వి.కె. రావ్, B.A.

సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్-వైద్యాచార్య)
వివాహము కాకుండా వేయవలసినది లేదు. దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, సుఖవ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ చికిత్స కలదు ... ...
రావూస్ క్లినిక్,
తెనాలి. ఫోన్: 700.

మంచి పుస్తకాలు
1. జీవితరహస్యాలు:- దివ్య కామ సూత్రాలు. రూ. 5
2. యువతి:- దాంపత్యరహస్యాలు. రూ. 5
3. సంతానము:- గర్భనిరోధ మార్గాలు. రూ. 5
4. చేతిపనులు:- సంపాదన మార్గాలు. రూ. 5
5. అద్భుతహాస్యకథలు:- నవ్వటానికే. రూ. 5
6. రసికస్త్రీయుక్తులు:- శృంగార హాస్యం. రూ. 5
7. మానసశాస్త్రములు:- స్వప్నాలడిక్షనరీ. రూ. 5
8. మానసికశక్తులు:- అన్నీ అనుభవాలతో. రూ. 5
9. మంత్రశక్తి:- వివిధ సాధనరహస్యాలు. రూ. 5
10. విదుపవైద్యవిధానాలు:- అన్నిరోగాలకు విధములు. రూ. 16
11. ఆహారవైద్యము:- ప్రకృతి ఆహారమార్గాలు. రూ. 10
12. మూలికావైద్యము:- అందరికీ తెలిసినమొక్కలతో. రూ. 10
13. దైవదర్శిని:- బాధల విముక్తికి దైవరహస్యాలు. రూ. 10
14. వ్యవహారదర్శిని:- నిత్యవ్యవహారవిజ్ఞానబోధిని. రూ. 10
రూ. 20. ఆపై విలువ ఆర్డర్లకు వి.పి. పోస్టు ఖర్చులు ఉచితం
అంతకన్నా తక్కువ ఆర్డర్లకు పోస్టేజి రూ. 4 అదనం
దేశసేవ ప్రచురణలు
5/3 ఆర్‌.టి. పంజాగుట్టకాలనీ, హైదరాబాదు-4

ఎవరినైనా ప్రేమించి పెళ్ళి చేసుకోవాలనుకుంటే ధర ఇంకా ఎక్కువకు పోతుంది. ప్రేమించిన వస్తువు విలువ పెరగటం సహజమే కదా? పిల్లలు ప్రేమించుకొని మన దాకా వచ్చారంటే అర్థమేమిటనుకుంటున్నారు? అన్ని సంప్రదాయాలతో పాటు కట్నాల సంప్రదాయాన్ని గాలికెగురుస్తున్నామని చెప్పటం. ఆలోచించండి.' కాబోయే వియ్యంకుడి సలహా.

కేశవరెడ్డి పూర్తిగా ఆలోచించ లేదు. లెక్కలు, కూడికలు, తీసివేతలు చేస్తూ ఆలోచించాడు.

అంత ఖర్చు పెట్టి చదివించింది కాక, అంత కట్నం పోసి పెళ్ళి చేయడం చాలా వికృతంగా కనిపించింది. అంతకన్నా ఏ బీదవాడినో అల్లుడిని చేసుకుంటే?

తండ్రి ఆలోచన వింటూనే తోక తొక్కిన తాచులా లేచింది యశోధర.

'బిడ్డల్ని డాక్టరు చేద్దామన్న ఆదర్శం ఒక్కటే కాదు. తరవాత పరిణామాలుకూడా ఆలోచించుకుని రంగంలోకి దిగవలసింది. వైద్యం చదివిన కూతుర్ని పొలం దున్నుకునే వాడికో, గుమాస్తాకో ఇచ్చి చేద్దామన్న ఆలోచన రావటం ఎటువంటి ఆదర్శం? మీకు డబ్బు కంత కక్కుర్తి అయితే నేనులే పెళ్ళి చేసుకోను.'

కాబోయే వియ్యంకుడి కాళ్ళు పట్టుకోక తప్పలేదు. లేదు. గిని గిని బేరమాడుతున్న కేశవరెడ్డిని చూచి ఆయన నవ్వి అన్నాడు:

'ఏమీ లేని వార్తకే మీరు బేరమాడినా, నేను తగ్గించినా ఫలం ఉంటుందండీ, బావగారూ. భూస్వామ్య పద్ధతికి మీ లాంటి వారే వ్యతిరేకులటగా? భూమి అమ్మి పారేసి లక్షణంగా కూతురు పెళ్ళి చెయ్యండి. మీ ఆదర్శానికి మరి కొంచెం దగ్గర అవుతారుగా?'

వియ్యంకుడి రాజకీయ వ్యంగ్యాన్ని పట్టించుకో లేదు కేశవరెడ్డి. భూమి అమ్మి, బోలెడంత కట్నం పోసి కూతురు పెళ్ళి ఘనంగా చెయ్యక తప్పలేదు.

■ ■ ■

డబ్బు కాస్త ఎక్కువ ఖర్చయినా, కూతురికి చాలా గొప్ప సంబంధం చేశాడని కేశవరెడ్డిని వూళ్ళో వాళ్ళంతా పొగిడారు.

'ఒక్క కూతురే అనుకుంటే కేశవరెడ్డి అల్లుడూ డాక్టరే. ఇక పల్లెటూళ్ళు బాగు పడతాయి. డాక్టర్లకి కొరత ఉండదు.'

'ఎలాగైనా కేశవరెడ్డి ఆదర్శమంటే ఆదర్శమే. అల్లుడి చేత ప్రాక్టీసు ఎప్పుడు పెట్టిస్తావు, రెడ్డీ?'

పెళ్ళయి మూడు విందులకు పంపిస్తూ ప్రాక్టీసు విషయం ప్రస్తావించాడు కూతురుతో మళ్ళీ.

'నా దేముంది, నాన్నా? ఆడదాన్ని. పెళ్ళయ్యాక భర్త చెప్పినట్లు నడుచుకోవలసిన దాన్నేగా? ఆయన ఏం చేయమంటే అది చేస్తాను. ఆయన్ని అడుగు' ఎంతో నమ్రతగా చెప్పినా, కూతురు దొరతనికి కేశవరెడ్డి దిగ్భ్రమ చెందాడు. నిన్నటిదాకా 'మీ మాట నేను కాదంటానా, నాన్నా?' అన్న పిల్ల. ఇంతలో ఎంత మార్పు? చదువుకున్న చిలకేనా తన కూతురు?

'అల్లుడుగారూ, నా దో చిన్న కోరిక.'

'చెప్పండి.'

'ఒక ఆదర్శంతో, గమ్యాన్ని దృష్టిలో ఉంచుకుని యశోధరకు వైద్యం చదువు చెప్పించాను. ఆ గమ్యం దగ్గరికి చేరింది. నా కోరికను మీరు తీర్చాలి. మీరు, అమ్మాయి ఈ వూళ్ళో ప్రాక్టీసు'...

'వ్వాట్?'

'ఈవూరు కాకపోతే మీవూరు. మరోపల్లెటూరు. పల్లెల్లో పుట్టి డాక్టర్లు అయిన మీ లాంటి వాళ్ళుకూడా పల్లె ప్రజలకి సేవ చేయటానికి.'

'హో! ఇదా మీ కోరిక? ఆదర్శం మంచిదే. ఐ అప్రీషియేట్ యువర్ ఐడియా!'

కేశవరెడ్డికి ఎవరెస్టు ఎక్కినంత సంతోషమయ్యింది. ఎన్నికష్టాలు పడితేనేం, ఎంత ఖర్చయితేనేం? చివరికి తను అనుకున్నది సాధించ బోతున్నాడు.

'బట్, నాకు కొన్ని ప్రాక్టికల్ డిఫికల్టీస్ ఉన్నాయి. పైగా ఆ ఆదర్శం ఆచరణ నా తోనే ఎందుకు ప్రారంభం కావాలి?'

కొండమీది నుంచి లోయలోకి తోసినట్లయింది కేశవరెడ్డి పని!

'ఈ సందర్భంలో మీకో శుభవార్త అందిస్తున్నా. నాకు అమెరికా వెళ్ళే చాన్సు వచ్చింది. అక్కడ పెద్ద ఆఫర్ వచ్చింది. పాస్‌పోర్టులుకూడా వచ్చాయి. ఇంకో నెలలో ప్రయాణం.'

వెర్రివాడయ్యాడు కేశవరెడ్డి. అనుకోకుండానే అడిగాడు: 'మరి యశోధర?'

'అల్లుడు హుందాగా నవ్వాడు.

'మీ అమ్మాయిని వదిలేసి నేను అమెరికాకు వెళతానని భయపడుతున్నారా, మామగారూ? నో మా హనీమూన్ అమెరికా లోనే. ఇద్దరికీ పాస్‌పోర్టులు వచ్చాయి. ఆ కొన్ని కోర్సులను అమెరికాలో పూర్తి చేస్తే, మంచి ఆఫర్స్ ఉన్నాయి. అక్కడే. మీ కెందుకు? ఆ విషయాలన్నీ నేను చూసుకుంటాగా?'

కానీ, కూతురు అమెరికాలో ఉద్యోగం చేస్తే తన కేం లాభం?

ఆమె చదువు కని బోలెడంత ఖర్చు పెట్టిన ఈ దేశానికేం లాభం?

దగా! ఇదో రకం 'దగా' కాదూ?

'ఏం, మామగారూ? మీ కూతురూ, అల్లుడూ కూడా అమెరికాలో, మంచి పొజిషన్స్‌లో ఉన్నారంటే మీ కెంత గొప్ప? మీకు ఆనందంగా లేదూ?''

కేశవరెడ్డి అల్లుడికి సమాధానం ఇవ్వలేదు. ఆ ఆనందం, గొప్పల ఖరీదుని లెక్కలు కట్టుతున్నాడు!

'నే నప్పుడే చెప్పాను. పెళ్ళి కావలసిన ఆడపిల్లకు అంతంత చదువు లెందుకంటే విన్నారా? ఇంత ఖర్చు పెట్టించి చివరికి కనీసం కళ్ళతో చూసుకోవటానికికూడా లేకుండా ఎగిరిపోయింది.' భార్య దెప్పింది ఏడుస్తూ.

'అది ఎక్కడికి? పెట్టుబడి దారీ అమెరికాకు?'

భార్య, కొడుకులతోపాటు వూరంతా అలాంటి మాటలతో పొడుస్తూ ఉంటే, కేశవరెడ్డి ఆదర్శం సిగ్గుతో తల వంచుకోక తప్పలేదు. *